S T U A P

గౌరవనీయులైన ఉన్నత పాఠశాలల ప్రధానోపాధ్యాయులకు&మండల అధ్యక్ష,ప్రధానకార్యదర్శులకు,

ప్రస్తుతము ఉన్నత పాఠశాలల నందు విద్యాపరమైన ఆంశములను నిర్వర్తించుచూ, దానితో పాటుగా పరిపాలన పరమైటువంటి ఉపాధ్యాయులకు సంబంధించి సర్వీసు పరమైన ఆంశములను కూడా నిర్వర్తించుట యందు ప్రధానోపాధ్యాయులకు చాలా కష్టముగా యున్నది అనుటలో అతిశయోక్తిలేదు.అదే విధంగా జిల్లా పరిషత పాఠశాలల నందు ఉపాధ్యాయులకు అవసరమయ్యే కనీస సమాచారము మరియు దానికి సంబంధించి ఫారాలు తెలుసుకొని ఉన్నత పాఠశాలల ప్రధానోపాధ్యాయులకు సహాయ,సహకారాలు అందించుటలో మండల శాఖ అధ్యక్ష, ప్రధానకార్యదర్శులు బాధ్యత వహించాలి అనుటలో అతిశయోక్తి లేదు. ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు మరియు మండలశాఖ అధ్యక్ష,కార్యదర్శులు ఒక వైపు విద్యార్థులు యొక్క అభివృద్ధికి,మరొక వైపు ఉపాధ్యాయులకు సంబంధించి సేవలు సక్రమంగా అందించినచో పాఠశాల ఎంతో సర్వతోముఖాభివృదిచందును. కాబట్టి పాఠశాల ప్రధానోపాధ్యాయులు విద్యార్థులయొక్క అభివృద్ధికి అందించు సేవలు మరియు ఉపాధ్యాయులకు అందించు సర్వీసుపరమైన సేవలు అదే విధముగా మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు కూడా తమ వృత్తికి న్యాయం చేయడం & ఉపాధ్యాయులకు అందించు సర్వీసు పరమైన సేవలు అనేవి ఓకే నాణెమునకు వున్న బొమ్మ,బొంసు లాంటివి అని గమనించాలని వినయపూర్వకంగాకోరుచున్నాము.

పాఠశాల నందలి ఉపాధ్యాయులకు సంబంధించి పలు రకాల సెలవులను మంజూరు చేయుట,వేతన స్థిరీకరణలు(పదోన్నతి/6/12/18/24 సం॥ స్కేల్సు మంజూరు), పి.యఫ్, ఎ.పి.జి.యల్.ఐ.లోనులు,బదిలీ ఉత్తర్వులు, సంపాదిత సెలవులను మంజూరు చేయుట,వీటిని నగదుగా మార్చు కొనుటకు ఉత్తర్వులు మరియు పదవీవిరమణకు సంబంధించి అన్నిరకాల బెనిఫిట్స్ ఇప్పించుట యందు ప్రతి పాఠశాలయందు ఎక్కువ శాతం **ప్రధానోపాధ్యాయులు** మరియు ఒక **ఉపాధ్యాయుడు**/క్లర్ కష్ట పడవలసిన అవసరం ఎంతైన ఉండుట వలన వీరు పాఠశాల నందలి విద్యార్థుల యెడల శ్రద్ద వహించకపోవడం తదననుగుణంగా పాఠశాల అభివృద్ధి కొంత వరకు కుంటుపడుచున్నదనే ముఖ్యమైన భావనతో మేము ఉపాధ్యాయులకు సంబంధించి కొన్ని ముఖ్యమైన ఉత్తర్వులు మరియు కొన్ని కవరింగ్ లెటర్సు **మోడలు కాపీలు** ఈ వెబ్‌సైట్ నందు తయారు చేయడం జరిగింది.దీని వలన కొంతవరకైన పాఠశాలనందలి ప్రధానోపాధ్యాయుల వారికి మరియు వీరికి సహాయం చేయు ఉపాధ్యాయులకు/క్లర్క్‌లకుమరిముఖ్యంగా మండల శాఖ అధ్యక్ష,ప్రధాన కార్యదర్శులకు ఉపయోగ పడునని ఉద్దేశ్యంతో అనుభవంతో ఈ కార్యక్రమానికి శ్రీకారం చుట్టడం జరిగింది.

దీనికి గాను సహాయ, సహకారంలు అందించిన మా తోటి ఉపాధ్యాయులకు, మిత్రులకు మండల, జిల్లా,రాష్ట్ర స్థాయి యస్.టి.యు.ప్రతినిధులకు మరిముఖ్యంగా ఎంతో తోడ్పాటును మా వెనుక నుండి పరోక్షంగా సలహాలు/ సూచనలు అందించు పిడుగురాళ్ళ మండల సీనియరు ఉపాధ్యాయులకు అభినందనలు.

మేము పొందు పరచినటువంటి మోడలు ఉత్తర్వులు & కవరింగు లెటర్సు కాపీలందు ఏదైన పొంపాటును గ్రహించిన యెడల సహృదయంతో మాకు తెలియ పరచి భవిష్యత్తు నందు ఇటువంటి కార్యక్రమములు చేయుటకు మంచి సూచనలు ఇవ్వగలరని వినయపూర్వకంగా తెలియపరచు కొను చున్నాము

ఇట్లు,

శ్రీ డి. దేవరత్నం, స్కూలు అసిస్టెంట్ (మాథ్స్)
జి.ప.ఉ.పాఠశాల,బ్రాహ్మణపలి-9949407437

శ్రీ షేక్ మహమ్మద్ రఫీ, సె.గ్రే.టీ.
మం.ప.ప్రా.పాఠశాల,పిడుగురాళ్ళ-9290794844